01ATP01F_01ATP01F.qxd 01-11-2024 PM 11:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 02 నవంబర్ 2024 పేజీలు : 04

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు
- మంత్రి సత్యకుమార్ యాదవ్
- కట్టెల పొయ్యి ఉన్న ఇంటికి గ్యాస్ సిలిండర్ తెచ్చిన ఘనత చంద్రబాబుదే : పరిటాల సునీత

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , లబ్దిదారులకు ఉచిత గ్యాస్ అంజదేస్తున్న మంత్రి, ఇతరులు

ధర్మవరం రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, ఎలాంటి వివక్షతకు తావు లేకుండా అర్హులన వారందరికీ పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ధర్మవరం పట్టణంలోని హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలో దీపం పథకం-2 లబ్దిదారులకు మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే సునీత, జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ చిలకం మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దీపం-2 పథకం నేడు లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల ముందు లబ్దిదారులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి ఇంకా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తుందని ముందుగా లబ్దిదారులు సిలిండర్‌కి అవసరమైన డబ్బు చెల్లిస్తారని, అనంతరం రెండు రోజుల్లో తిరిగి వారి ఖాతాలకు ప్రభుత్వం నగదు జమా చేస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు విధి విధానాలు వివిధ మాధ్యమాల ద్వారా అధికారులు తెలియజేయడం జరిగిందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఒకప్పుడు కట్టెల పొయ్యితో మహిళలు పడుతున్న ఇబ్బందులు గమనించి, పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రిచంద్రబాబుకే దక్కుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం ధర్మవరంలో అట్టహాసంగా శుభపరిణామం అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 2,684 కోట్లు ఖర్చవుతోందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 876 రూపాయలు ఉండగా, ఇ ంయలో కేంద్రం 25 రూపాయలు ఇస్తోందని, 851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందన్నారు. మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లో మీ అకౌంట్‌లో నేరుగా జమా అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, హెచ్‌పి గ్యాస్ డీలర్ గోవింద చౌదరి, ఆర్డిఓ మహేష్, డిఎస్ఓ వంశీకృష్ణరెడ్డితోపాటు మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక్క చంద్రబాబుకే సాధ్యం

- ఒక్క అవకాశం అంటూ వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి
- రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- సత్యసాయి జిల్లా పెనుకొండలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ ఎమ్మార్వో కార్యాలయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే వాహనాలను మంత్రి సవిత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె టీ స్వయంగా టీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సంపద సృష్టించడం సజావుగా పథకాలు అమలు చేయడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమని నాడు 25 ఏళ్లక్రితం దీపం పథకం పెట్టి, ప్రతి ఒక్కరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, ఎన్నికల హామీల్లో భాగంగా ఇప్పుడు దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. సత్యసాయిజిల్లాలో 5,36,289 మంది లబ్దిదారులకి అందజేస్తున్నామని మంత్రి తెలియజేశారు. పెంచిన పెన్షన్లు, మెగా డిఎస్సీ విడుదల తదితరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఆనందరావు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ 5 మండలాల ఎమ్మార్వోలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వయంగా టీ చేస్తున్న దృశ్యం

క్షేత్రస్థాయిలో పర్యటించి రైతాంగాన్ని ఆదుకోండి

- అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించండి - పోలవరం ఎత్తు తగ్గింపుతో ప్రయోజనం శూన్యం -వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 1 ప్రభాతవార్త

జిల్లాలోని మంత్రులు, కూటమి ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతాంగ సమస్యలను గుర్తించి వారిని ఆదుకునే దిశగా దృష్టి సారించాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఖరీఫ్ సీజన్‌లో సరైన సమయంలో వార్షలు కురవక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు అందని పరిస్థితుల్లో కరువు మండలాలను ప్రకటించిన విధానంలో ప్రభుత్వం తీసుకున్న ప్రామాణికం వల్ల జిల్లా రైతాంగం దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మండలాలను మాత్రమే ప్రభుత్వంప్రకటించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు. కరువు మండలాలను ప్రకటించడం వల్ల ఇన్‌పుట్ సబ్సిడి ప్రయోజనాలు చేకూరడమే కాకుండా కేంద్ర బృందం పర్యటించి రైతులను ఆదుకునే అవకాశం ఉంటుందన్నారు. గత నాలుగు నెలల కాలంలో జిల్లాలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు రైతాంగం గురించి ఆలోచించిన పరిస్థితి కనపడటం లేదన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే దిశగా జిల్లాలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఆయన మిగతా 3 లో...

పథకాలను పేదల దరికి చేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే

- ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను పేదలకు దరిచేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వందే నని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స హామీల్లో ఒక్కటైన ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం దీపం-2ను దీపావళి కానుకగా శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుంచి లాంఛనంగా ప్రారంభించారు. అందులో భాగంగా కదిరి పట్టణంలోని రాయచోటి రోడ్డులో సిరికల్చర్ కార్యాలయంలో నిర్వహించిన దీపం పథకం కార్యక్రమానికి కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగమై సూపర్‌సిక్స్‌లో ప్రధానమైన దీపం పథకం హామీని నేడు అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు లబ్దిదారులకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి ఇంకా 3 గ్యాస్ సిలిండర్లుపంపిణీ చేస్తుందని ముందుగా లబ్దిదారులు సిలిండర్‌కు అవసరమైన డబ్బు చెల్లిస్తారని సిలిండర్ డెలివరీ అయిన రెండురోజుల్లో వారి ఖాతాలకు ప్రభుత్వం మొత్తం నగదును జమా చేస్తుందన్నారు. అప్పులు చేసి హామీలు నెరవేర్చే కంటే సంపదను సృష్టించి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వం ఆర్థిక పరమైన క్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పటికీ అగ్నికి ఆధ్యం తోడైనట్లు బాబుకు పవన్ తోడై వీరిద్దరికి మోదీ తోడు కావడంతో త్రిబుల్ డక్కర్ ఇంజన్ స్పీడులో కూటమి ప్రభుత్వం పరుగులు పెడుతోందన్నారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్లను మహిళలకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్ హామీని అమలు చేయడం పట్ల మహిళలు హర్షిస్తూ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రాసద్‌తోకలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పటట్ణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఆర్‌డిఓ వివి.శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు పాలవల అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కర్నూరం ఫ్యాక్టరీలో విషవాయువు పీల్చి ఆరుగురు కార్మికులకు అస్వస్థత

- ఇద్దరి కార్మికుల పరిస్థితి ఆందోళనకరం - ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స - సంస్థ ప్రతినిధులు దగ్గురుండి ఏర్పాట్లు

విషవాయువును పీల్చడం వల్ల అస్వస్థతకు గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా శింగనమల మండలం కొత్తవల్లిలో సప్తగిరి కర్నూరం ఫ్యాక్టరీలో శుక్రవారం ఓ ప్రమాదంలో విషవాయువు పీల్చడంతో ఆరుగురు కార్మికుల కావడంతో వారిని అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనక రంగా ఉన్నట్లు తెలియవచ్చింది. తీవ్ర అస్వస్థతకు గురైన కార్మికుల్లో నాగేంద్ర ప్రసాద్(అనంతపురం), లక్ష్మినారాయణ, ఓబులేసు(లోలూరు), హరినాథ (బుక్కరాయసముద్రం), కృష్ణ (పామిడి) ఉన్నట్లు పరిస్థితి తీవ్రం హుటాహుటిన సమాచారం. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లాకేంద్ర సమీపంలోని వడియంపేట దగ్గర్లో కొత్తపల్లి గ్రామం వద్ద ఉన్న ఒక ప్రైవేట్ కర్నూరం ఫ్యాక్టరీలో శుక్రవారం సాయంత్రం ఘోర ఘటన చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలో అవుట్ సంపును క్లీన్ చేస్తుండగా ఇద్దరు అస్వస్థతకు గురయ్యారు. వారిని కాపాడబోయి మరో నలుగురు కూడా అస్వస్థతకు మిగతా 3 లో...

ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలుపాలన్నదే లక్ష్యం

- దీపం-2 ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్
- జిల్లాలో 1.85 లక్షల మంది దీపం కనెక్షన్ లబ్దిదారులకు ఏడాది 3 ఉచిత సిలెండర్లు వర్తిస్తాయని వెల్లడి

దీపం-2 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

జిల్లాలను ప్రగతి పథంలో నడిపి ప్రభుత్వ సంక్షే పథకాల అమలులో రాష్ట్రంలోనే మోదటి మూడు స్థానాల్లో నిలుపాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నామని అనంతపురం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం మధ్యాన్నం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు దీపావళి కానుకగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లను అందించే దీపం-2 పథకంను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వళనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఎంపిక చేసిన ఐదుగురు లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలెండర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో లబ్దిదారులనుద్దేధించి కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ దీపం-2 పథ్కం మహిళలకు ఎంతో ఉపయోగపడే పథకమని ఈ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బియ్యం కార్డు కల్గిన ఈ పథకం వర్తిస్తుందన్నారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం 4,5 సంవత్సరాలకు ఒకసారి కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తుందని ఆ సమయంలో సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ చేపట్టి అర్హులను బియ్యం కార్డులను జారీ చేస్తున్నా మన్నారు. కొత్తగా రేషన్‌కార్డులు ఎంతమందికి అవసరమవుతాయో జాబితాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అవసరమైతే ప్రభుత్వంతో అనుమతి తీసుకొని ప్రత్యేక కార్యక్రమం ద్వారా రేషన్‌కార్డుల జారీకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 1,85,246 దీపం గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, ఉరవకొండ నియోజకవర్గంలో 17,045 మందికి ఉచిత సిలెండర్లకు అర్హులున్నారన్నారు. నియోజకవర్గంలోని గ్యాస్ ఏజెన్సీలు ఉచిత గ్యాస్ సిలెండర్లను మిగతా 3 లో...

అనంత కలెక్టరేట్‌లో మిస్ ఫైరింగ్

- ట్రెజరీలో పేలిన గన్ - తృటిలోతప్పిన ప్రమాదం - నిలకడగా కానిస్టేబుల్ ఆరోగ్యపరిస్థితి

గాయపడిన హెడ్ కానిస్టేబుల్ , జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో గాడ్ రూమ్ , గన్ మిస్ ఫైర్ అయిన ప్రాంతం

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

.స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని జిల్లా ట్రెజరీలో శుక్రవారం ఉదయం గన్ మిస్ ఫైర్ అయింది. ఉదయాన్నే ఈ సంఘటన సంచలనం అయింది. మిస్ ఫైర్ సంఘటనలో కానిస్టేబుల్ ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పుకున్నారు. ట్రెజరీలో నైట్ డ్యూటీలో ఉన్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు చేతిలో గన్‌మిస్ ఫైర్ అయింది. గన్ క్లీన్ చేస్తుండగా మిస్ ఫైర్ అయి భుజం వద్ద గాయమైంది.వెంటనే కానిస్టేబుల్ సుబ్బరాజును స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెబుతున్నారు. ఈ సంఘటనలో గాయపడిన కానిస్టేబుల్‌ను పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రిలో పరామర్శించారు.

గాయపడిన కానిస్టేబుల్‌కిచికిత్సలు చేస్తున్న డాక్టర్ రామస్వామి నాయక్ →

పెరుగుతున్న ప్లాస్టిక్ కవర్ల వాడకం

- ప్రజారోగ్యానికి ప్రమాదమంటున్న వైద్యులు - పట్టణంలో విచ్చలవిడిగా విక్రయాలు - నిద్రావస్థలో అధికారులు

గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త

మనిషి రోజువారి జీవితంలో ప్లాస్టిక్ వాడకం భాగమవుతోంది. ఆహార పదార్థాలు, పానీయాలు, కూరగాయలు, టి, టిఫెన్, తదితర వాటిని ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకెళ్లడం పరిపాటిగా మారుతూ వస్తోంది. పట్టణంలో వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, పండ్లు, కూరగాయల వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. అలాగే శుభకార్యాలు, ఫంక్షన్‌కు ప్లాస్టిక్‌తో తయారు చేసిన గ్లాసులు, ప్లేట్లను ఎక్కువగా తీసుకెళుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వీటిని తయారు చేస్తూ విక్రయిస్తున్నట్లు సమాచారం. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వీటి విక్రయం, వాడకం మరింత పెరుగుతూ వస్తోంది. ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను వాడి పడేయడం వల్ల చెత్తకుప్పలు, డ్రైనేజి కాలువల్లో చేరి కాలువలు నిండిపోయి మురుగునీరు రోడ్లపైకి వచ్చి దుర్గంధం వెదజల్లుతోంది. అంతేకాకుండా వాటిని పశువులు మిగతా 3 లో...

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

కంబదూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

సీఎం చంద్రబాబు దీపం 2.0 పథకాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా కంబదూరు మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో లబ్దిదారులైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేదేపా నాయకులు లబ్దిదారుల ఇంటికి వెళ్లి గ్యాస్ స్టాప్ వెలిగించి స్వయంగా టీ తయారు చేశారు. అనంతరం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి మూడు సిలిండర్లను అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దారు బాలకిషన్, మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకుడు దండా వెంకటేషులు, తలారి స్వామి, లింగ సురేంద్ర,మారుతి, గంగిరెడ్డి, గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు వేణు, మహిళల లబ్దిదారులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ పంపిణీ

బ్రహ్మసముద్రం, నవంబర్ 1 ప్రభాతవార్త

మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, తహశీల్దారు సుమతి

మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా దీపావళి శుభాకాంక్షలతో నేడు మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రసంగిస్తూ.. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పెన్షన్ మూడు వేలను పెంచి అందజేస్తున్నారన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సారథ్యంలో గ్రామాలలో సిసిరోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు తీర్చుతున్నారన్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టు హంద్రీ నీవా నీటిని మళ్లించి రాష్ట్రంలోనే నియోజకవర్గంను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దారు సుమతి ప్రసంగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకం ద్వారా మహిళలకే కాకుండా తెల్లరేషన్‌కార్డు కలవారికి ఉచిత గ్యాస్ పొందేందుకు వీలు కల్పిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కన్వీనర్‌తో పాటు ఎంపిడిఓ నందకిషోర్, మాజీ కన్వీనర్ రాజశేఖర్‌గౌడ్, మాజీ ఎంపిపి మంజుళ,వన్నూర్‌స్వామి,సర్పంచులు పెట్టిగారి మంజునాథ్, సందీప్‌కుమార్, జనార్ధన్, గ్యాస్‌డీలర్ లోకేష్, సిహెచ్‌డిటి ఆన్‌సార్‌వలి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్ఐ.నాగిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, సర్పంచు వనితా మల్లికార్జున, డీలర్ల అధ్యక్షుడు కె.మల్లికార్జున, రెవెన్యూ సిబ్బంది గ్యాస్ సిబ్బంది మహిళలు, తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం, నవంబర్ 1 ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ చేస్తున్న కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

మండల కేంద్రంలో నెలవారి యన్‌టి ఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు నేడు మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు, మండల ప్రత్యేక అధికారి ఏపిడి రమేష్‌నాయక్, ఎంపిడిఓ నందకిషోర్ స్థానిక నాయకులతో కలిసి తిప్పయ్య దొడ్డి గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్ దారులకు అందజేశారు. అనంతరం ప్రజలతో సమస్యలను అడిగి సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా వీధుల వెంబడి ఏరైలై పారుతున్న మురికి నీటి సమస్య పరిష్కారం కోసం తాత్కాలిక చర్యగా ప్రతి ఇంటికి వ్యక్తిగత సోక్‌పిట్స్, కమ్యునిటీ సోక్‌పిట్‌స ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి తక్షణం ఎస్టిమేట్స్ తయారు చేసి పనులు చేపట్టాలని ఉపాధిహామీ సిబ్బందికి ఆదేశజంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరమేష , వెంకటేష్, గౌడ్, పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ పంపిణీకి కట్టుబడి ఉన్న తెదేపా కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప

కణేకల్లు, నవంబర్ 01 ప్రభాతవార్త:

ఉచిత సిలెండర్లు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో ప్రకారంగా ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ కార్యక్రమాన్ని కట్టుబడి ఉండి ఉచిత గ్యాస్ సిలెండరున్ల పంపిణీ చేపడుతున్నామని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప అన్నారు. శుక్రవారం స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నందు తహసీల్దార్ ఫణికుమార్ అధ్యక్షతన ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ ఆనందరాజులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం రాకముందు ఇచ్చిన వాగ్దానాలన్నీ ఒకటి నెరవేర్చుకుంటూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధితో ముందుకు సాగుతుందన్నారు. ఎన్డీఏ కూమిటి ప్రభుత్వంలో నిధులు సేకరించి వాటి ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడమే చంద్రబాబు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమన్న, ఈఓ ప్రసాద్, కన్వీనర్ కుళేకుర్తి లాలెప్ప, రైస్‌మిల్ చంద్రశేఖరగుప్తా, బిటి రమేష్‌బాబు, కవిట్ మాబు, అనిల్‌చౌదరి, ముజ్జు, ఈరప్ప, వన్నూరు స్వామి, గ్యాస్ ఏజెన్సీ అధినారాయణ, సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా దీపం-2

గుమ్మఘట్ట, నవంబర్ 01 ప్రభాతవార్త:

ఉచిత సిలెండర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ అమలు చేస్తామని మాట ప్రకారం సంవత్సరానికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని దీపం-2పథకాన్ని తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, టిడిపి మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలువ సన్నన్న, గోనబావి మిద్దింటి దానవేంద్రప్ప, సర్పంచ్ విజయలక్ష్మి, శ్రీసాయి కనక భారత్ గ్యాస్ ఏజెన్సీ కృష్ణమీణ ప్రారంభించారు. మండలంలో 7368మంది లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

కార్తిక మాసం సందర్భంగా మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు

కంబదూరు, నవంబర్ 1 ప్రభాతవార్త

మల్లేశ్వర ఆయంలో పూజలందుకుంటున్న దృశ్యం

నేటినుంచి కంబదూరు మల్లేశ్వర ఆలయంలో కార్తిక మాస పూజలు శివపార్వతులకు అత్యంత ప్రీతికరమైన కార్తిక మాసం నేటినుంచి ప్రారంభం కానుంది. ఈ మాసాన్ని హిందువులు పరమ పవిత్రమైన మాసంగా భావిస్తుంటారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయంలో నేటినుంచి స్వామి వారికి నెల రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు మీడియాకు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రా ష్ట్రాల నుంచి భక్తులు ఆలయాన్ని సందర్శించే అవసరం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

రెండు రోజులు దీపావళి సంబరాలు

కణేకల్లు, నవంబర్ 01 ప్రభాతవార్త:

కణేకల్లు మండల వ్యాప్తంగా దీపావళి సంబరాలు గురువారం, శుక్రవారం రెండు రోజులు అమావాస్య రావడంతో కొంతమంది గురువారం మరికొంత మంది శుక్రవారం దీపావళి అమావాస్య పూజలు నిర్వహించుకున్నారు. ఇంటిలోనూ, వ్యాపారాల దుకాణాల్లోనూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించుకొని పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరించి లక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు దుఖానాలు కళకళలాడాయి. కానీ గురువారం సాయంత్రం 6గంటల సమయంలో గంటసేపక కురిసిన భారీ వర్షాలకు ప్రజల రోడ్డుపైకి రాకుండా వ్యాపారాలు ఎక్కడ అక్కడే స్తంభించిపోయాయి. గత ఐదు సంవత్సరాల క్రితం ఇప్పుడు పోల్చుకుంటే దాదాపు దీపావళి పండుగ సంబరాలు తగ్గుముఖం పట్టాయి. ప్రజల బాణాసంచాల కూడా కాల్చడం తక్కువయింది. ప్రజలకు అదాయం తక్కువ ఖర్చులో ఎక్కువ కావడంతో ఉన్నదాంట్లోనే చేసుకోవడం మొదలు పెట్టడంతో మండల వ్యాప్తంగా వ్యాపారాలు సన్నగిల్లాయి. ఏదిఏమైనా లక్ష్మీపూజ అంటేనే ఉన్నదాంట్లోనే ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఈ లక్ష్మీపూజలు నిర్వహించుకున్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గుత్తి, నవంబర్ 5 ప్రభాతవార్త

గ్యాస్ సిలిండర్ అందచేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో మహిళలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ ఓబులేసు, తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మదీనా ఎంటర్‌ప్రైజెస్ భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద టిడిపి హామీ మేరకు ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మహిళలకు ఉచితంగా సిలిండర్లను అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారని సంక్షేమ ప్రాధాన్యతగా ఆయన పనిచేస్తున్నారని కొనియాడారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు వున్న ప్రతి ఒక్కరికి సిలిండర్లను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హుస్సేనప్ప, టిడిపి కన్వీనర్ చౌదరి, జనసేన కన్వీనర్ సురేష్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో 95.79శాతం పెన్షన్ల పంపిణీ

-మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్

కళ్యాణదుర్గం, నవంబర్ 1 ప్రభాతవార్త

పెన్షన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ప్రతి స్థాత్మకంగా నిర్వ హిస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పంపి ణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళ్యాణదుర్గం మున్సిపల్ కమీషనర్ వంశీకృష్ణభార్గవ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 4,319 మంది సామాజిక భద్రత పెన్షన్‌దారులు ఉండగా 4,137మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉదయం మూడు గంటలపాటు సర్వర్లు పనిచేయక పోయినా అనంతరం వెసులుబాటు చేసుకుని, 95.79శాతం పెన్షన్లను పంపిణీ చేయగలిగామని అయనతెలిపారు. పెన్షన్లపంపిణీకోసం ఉదయం 6గంటలనుండే సచివాల యాలసిబ్బంది, టిడిపి నాయకుల సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.

వైభవంగా చండియాగం

డి.హీరేహాళ్, నవంబర్ 01 ప్రభాతవార్త:

చండి యాగం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో మహాలక్ష్మమ్మ అమ్మవారు

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓబులాపురం మహాలక్ష్మి అన్నదాన ఆశ్రమమునందు ఆశ్వీజ మాసం బహుళపక్షం చతుర్ధశి సందర్భంగా అమ్మవారి ఆశ్రమము నందు వైభవంగా చండియాగం పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా గురువారం డి.హీరేహాళ్ మండలం ఓబులాపురం సమీపంలో వెలసిన నిత్యాన్నదాన ఆశ్రమం మహాలక్ష్మమ్మ ఆలయంలో ఆశ్రమాధిపతి రఘుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు పలు రకాల పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి మాట్లాడుతూ ఈ దీపావళి పర్వదినం మూడవ రోజు శనివారం కార్తీక శుక్లపాడ్యమి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రధాన అర్చకులచేత విశేషపూజలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దీపావళి పండుగను వివిధ వాణిజ్య రంగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు గురువారం సాయంకాలం లక్ష్మీ పూజను ఆచరించాలని, సొంత గృహాల్లో లక్ష్మీపూజ నిర్వహించువారు శుక్రవారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశ్రమాధిపతి తెలిపారు.

నేడు మండల పర్యటనలో ఎమ్మెల్యే కాలవ

డి.హీరేహాళ్, నవంబర్ 01 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించేందుకు రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మండల పర్యటనకు విచ్చేయనున్నారు. శనివారం డి.హీరేహాళ్ మండలంలో ఎమ్మెల్యే కాలువ తన అనుయాయులతో కలిసి భూమిపూజ నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు మండల కన్వీనర్ హనుమంతరెడ్డి తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా ముందుగా ఉదయం హెచ్.సిద్దాపురం గ్రామంలో బిటిరోడ్డుకు భూమిపూజ నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ చెప్పారు. అనంతరం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో దీపం-2పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీచేసి మధ్యాహ్నం మండల కేంద్రంలో పిహెచ్‌సి సెంటర్‌లో నిర్మాణం చేపట్టనున్న స్కానింగ్, ల్యాబ్‌గదులకు భూమిపూజ చేయనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

హమాలీ కార్యాలయంలో ఘనంగా లక్ష్మీపూజ

డి.హీరేహాళ్, నవంబర్ 11 ప్రభాతవార్త:

లక్ష్మిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం పట్టణంలో పైగేరీ హమాలి యూనియన్ కార్యాలయంలో ఆ సంఘం యూనియన్ అధ్యక్షుడు గురుమాల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్చకులు కులుకుంటస్వామి మహాలక్ష్మి అమ్మవారి పూజలు జరిపించారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని పాతబస్టాండ్ రాణిచత్రం ఎదురుగా ఉన్న పైగేరీ హమాలి యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన లక్ష్మీపూజలో రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని హమాలీల అభిమానాన్ని పొందారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హమాలి సంఘం యూనియన్ సభ్యులు ఆనవాయితీగా నిర్వహిస్తున్న లక్ష్మీమాత పూజను నిర్వహించే పలువురు ప్రముఖులను పూజకు ఆహ్వానించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవను హమాలీ సంఘం యూనియన్ అధ్యక్షులు, సభ్యులు సన్మానించి మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని బహుకరించారు. పూజలో భాగంగా శనివారం హమాలీ యూనియన్ కార్యాలయం ఆవరణలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ అధ్యక్షులు, సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలలో రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, ఉపకార్యదర్శి పైతోట ముత్తప్ప, పైతోట రఘు, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి, హనుమంతు, తెదేపా నాయకులు పైతోట ఆంజి, పైగేరీ హమాలీ యూనియన్ సభ్యులు, లక్ష్మీబజార్ లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ కార్యదర్శి నాగరాజు, సభ్యులు బండి నాగరాజు, ఆంజినేయులు, గంగాధర తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

పొద్దు పొడువక ముందే ఫించన్లు పంపిణీ

డి.హీరేహాళ్, నవంబర్ 01 ప్రభాతవార్త:

ఫించన్లు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు, సిబ్బంది

కూటమి ప్రభుత్వం నాయకులు సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో కలిసి పొద్దుపొడువక ముందే అవ్వతాతలకు, వికలాంగులకు ఫించన్లు పంపిణీ చేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగళ్లి రాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆయాశాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఇళ్ల వద్దకే వెళ్లి ఫించన్ల సొమ్మును అర్హులకు అందించారు. ఈ నేపథ్యంలో కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బంది అందించిన అవ్వ తాతలు వికలాంగుల జాబితా ప్రకారం ఫించన్లు పంచి లబ్దిదారును అప్యాయంగా ఫలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ బోయ ఆంజినేయులు, ఆకాలనీ మైనార్టీ నాయకుడు ఖాసీంపీర, సచివాలయ సిబ్బంది మాధవి తదితరులు పాల్గొన్నారు.

బోరంపల్లిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

కళ్యాణదుర్గం రూరల్, నవంబర్ 01 ప్రభాతవార్త:

టిడిపి ప్రభుత్వ సభ్యత్వం నమోదు మరియు ఫించన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే అమిలినేని నరేంద్రబాబు ఆదేశాల మేరకు బోరంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి వెళ్లి నమోదు చేయడం జరిగింది. సభ్యత్వానికి మునుపు నవంబర్ ఒకటో తారీకు కావడంతో ఫిన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నవీన్, టిడిపి ప్రభుత్వ నాయకులు, సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచు మల్లికార్జున, గ్రామసీనియర్ నాయకులు మారెప్ప, రంగారెడ్డి, వెంకటేశులు, రామాంజినేయులు, ఎర్రిస్వామి, వాటర్ షెడ్ ఛైర్మెన్ రామాంజినేయులు, పాఠశాల ఛైర్మెన్ రామాంజినేయులు, బ్రహ్మయ్య, గోపాల్, మల్లయ్య, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్ఐలు

పుట్టపర్తి, నవంబర్ 01, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లాలో పనిచేస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన 7 మంది ఎఎస్ఐలు ఎస్ఐలు పదోన్నతులు పొందడంతో ఎస్పి వి.రత్నను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారంజిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి ఛాంబర్‌లో ఎస్పినికలుసుకొని పుష్పగుచ్చాలు అందించారు. ఈసందర్భంగా ఎస్పివారిని అభినందించి మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

జిల్లా ఎస్పిని కలసిన ఎస్ఐలు దృశ్యం

ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ పునఃప్రారంభం ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, నవంబర్ 01 ప్రభాతవార్త:

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

అర్హత కలిగిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఓ వరంగా ప్రారంభంచేసిన డిఎస్సీ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని టెంటు పరీక్షల కారణంగా నెల రోజుల పాటు వాయిదా వేశామని, ఈ ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్ మళ్లీ ఈ నెల 3వ తేదీ నుండి పునఃప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కన్నా ఈ సారి ఎక్కువ మంది అభ్యర్థులు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు అవుతారని ఆయన అంచనా వేశారు. నెల రోజుల పాటు ఏడుగురు శిక్షణకులు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఇందులో చాలా మంది అభ్యర్థులు కతంలో కన్నాటెటు పరీక్షల్లో 20 నుండి 25శాతం ఎక్కువ మార్కులు పొందినట్లు ప్రాథమిక సమాచారమన్నారు. ఆదివారం ఉదయం 9.30గంటల నుండి సాయంకలం 4.30గంటల వరకు ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎప్పటిలాగే పట్టణ సమీపంలోని ఉడేగోళం సమీపంలో ఉన్న టెక్స్‌టైల్ పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్‌లోనే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి అత్యత వ్యయప్రయాసాలకు వెళ్లి ఈ కోచింగ్ పొందాల్సి ఉండేదన్నారు. స్థానికంగానే ఏర్పాటు చేయడంతో రాయదుర్గం నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. అత్యంత ప్రతిబావంతులైన శిక్షకులను సుదూర ప్రాంతాల నుండి తీసుకువచ్చి శిక్షణ ఇప్పిస్తాఉన్నామన్నారు. కావున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణాద్యక్షుడు పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ స్కీం చిత్తశుద్ధికి నిదర్శనం

-ఇది మంచి కూటమి ప్రభుత్వం..రాష్ట్రం మొత్తం ఒకేరోజు ఫించన్లు

-గోరంట్ల మండలం మలసముద్రంలో పెన్షన్ల పంపిణీలో ఎంపి బికె పార్థసారథి

గోరంట్ల, నవంబర్ 1 ప్రభాతవార్త



పల్లెల్లో ఫించన్లు పంపిణీ చేస్తున్న ఎంపి పార్థసారథి

ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల సంక్షేమ ఫలాలు వన్‌బై వన్ మీ గుమ్మం వద్దకు చేరుతున్నాయని హిందూపురం ఎంపి బికె పార్థసారథి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనడానికి ఇది ఒక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గోరంట్ల మండలం మలసముద్రం గ్రామ పంచాయతీ జక్కసముద్రం, బూదిలివాండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల యువశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్థరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు, బెల్లాలచెరువు చంద్ర, నీలకంఠారెడ్డి, మైనార్టీ నాయకులు ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, నరేంద్రరాయల్, మరువపల్లి వెంకటరంగారెడ్డి, తదితరులు ఆయనకు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఫించన్లు అందచేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంటి వద్దకే పెన్షన్ల పంపిణీ అనేది కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎంపి మాట్లాడుతూ ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని మీకు అండగా వుంటామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసింహప్ప, నిమ్మల యువశేఖర్, నీకంఠరెడ్డి, నరేంద్రరాయల్, చిన్నరాయల్, ఉమర్‌ఖాన్, పసుపులేటి శ్రీనివాసులు, కార్తీక్‌యాదవ్, ఈశ్వరయ్య, కమలాకర్‌రెడ్డి, కుమార్, రంగయ్య, రాము, నాగవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఆది, రంగప్ప, ఆదినారాయణ, శీనా, ప్రశాంత్, సునీల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను కాపాడిన ఎమ్మెల్యే, మాజీమంత్రి

పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 01, ప్రభాతవార్త

సం

అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

శింగనమల, నవంబర్ 1 ప్రభాతవార్త

జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రైతులను నిర్లక్ష్యం చేస్తూ ఉత్తుత్తి వాగ్దానాలతో నట్టేట ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో సిపిఐ మండల సమితి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి వెంటనే కరువు సహాయక చర్యలు ప్రకటించాలని రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 4వ తేదిన జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తహశీల్దారు కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి

సిపిఐ నూతన మండల కమిటీ ఎన్నిక : సిపిఐ మండల కౌన్సిల్ మెంబర్లుగా 49 మందిని 15 మంది మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన సిపిఐ మండల కార్యదర్శిగా డి.చిన్నప్ప యాదవ్, మండల సహాయ కార్యదర్శిగా టి.రామాంజినేయులును నియమించినట్లు జిల్లా కమిటీ ప్రకటిం చింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారా యణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, జిల్లా సమితి సభ్యులు టి.రామాంజి నేయులు, మధు యాదవ్,వెంకటరెడ్డి, చేనేత మధు, భయన్న, చంద్రశేఖర్, ఓబుళపతి, మునిస్వామి, స్వరనాగప్ప, మసూద్‌వలి, వెంకటరాముడు, లక్ష్మిరంగయ్య, కుళ్లాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీనియారిటీ జాబితాలో లోపాలు సవరించాకే పదోన్నతులు చేపట్టాలి - ఏపిటిఎఫ్

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, ప్రదాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబుకి ప్రాతినిధ్యం చేస్తూ మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల కొరకు విడుదల చేసిన సీనియార్టి లిస్టులో అనేక తప్పులు అనగా రిటైర్డ్ అయిన వారు, మరణించిన వారు బదిలీ అయిన వారి పేర్ల కూడా జాబితాలో ఇంకా ఉన్నాయని వారు పేర్కొన్నారు. వివిధ పోస్టులకు అర్హత సాధించిన వారి వివరాలు ఎస్ఆర్‌లో నమోదు చేసినప్పటికీ సీనియార్టీ లిస్ట్‌లో వారి పేర్లు రాలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలో ఉన్న వివిధ పోస్టుల ఖాళీల వివరాలను ఇంత వరకు ప్రకటించలేదు. పై సమ స్యలపై జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల నుంచి అనేక అభ్యంతరాలు లేవనెత్తడం జరిగింది. అలా చేయని యెడల అనేక మంది సీనియర్ ఉపాధ్యాయులు ప్రమోషన్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదని సత్వరమే సీనియార్టి లిస్టులో ఉన్న అన్ని రకాల అభ్యంతరాలను లోపాలను సవరించకనే సీనియార్టీ లిస్టులు విడుదల చేసి పదోన్నతులు చేపట్టాలని పత్రికా ముఖ్యంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్సి రాజుద్దీన్, జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్‌వలి, రమణ, జిల్లా నాయకులు ఖలీముల్లా, ఇందాదు, ఉల్లా నస్రూల్లా, తిప్పేస్వామి, రామూర్తి, హిమగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కుటుంబమే ప్రధానంగా తెరకెక్కుతున్న సీరియల్ ఉమ్మడి కుటుంబం
- నవంబర్ 4 నుంచి ప్రారంభం

అనంతపురం, నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథతో సాగు సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌ను తన అభిమానవీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం, అనురాగాల నేపథ్యంలో సాగే ఆసక్తిక రమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఉమ్మడికుటుంబం ఈ సీరియల్‌లో ఉమ్మడి కుటుంబం విశిష్టత, ప్రాధాన్యం, కుటుంబ సభ్యుల మధ్యనున్న అనుబంధం, ప్రేమ, బ్యాతల, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. ఆకట్టుకునే కథతో రానున్న ఉమ్మడి కుటుంబం నవంబర్ 4న ప్రారంభం కానుంది. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో.. ఉమ్మడి కుటుంబం అనే విలక్షణమైన కుటుంబ నేపథ్యంలో సాగుసరి కొత్త సీరియల్‌తో వచ్చేచేస్తోంది జీ తెలుగు. కుటుంబమే మొదటి ప్రాధాన్యతగా జీవిస్తున్న ఆనంద భైరవి (రూప) తన కొడుకు కోసం తగిన వధువుని వెతుకుతుంది. సౌమ్యత, గౌరవం కలబోసినట్టున్న శరణ్య(సాక్షి)ను తన కొడుక్కి తగిన భాగస్వామిగా నమ్ముతుంది ఆనంద, శరణ్య సోదరి అనన్య(సుస్మిత) అందుకు పూర్తి భిన్నంగా ఆలోచిస్తూ స్వేచ్ఛయుత జీవనాన్ని ఇష్టపడుతుంది. ఆనంద కుటుంబంలోకి అనన్య ఎలా ప్రవేశిస్తుంది..? శరణ్య జీవితంలో ప్రతినాయకి ఎవరు..? అనే విషయాలు తెలుసుకోవాలనుకుంటే ఉమ్మడికుటుంబం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే అన్నారు.

ఉమ్మడి కుటుంబం సీరియల్ పోస్టర్

క్షేత్రస్థాయిలో పర్యటించి రైతాంగాన్ని ఆదుకోండి

నమొదటిపేజి తరువాయి... సూచించారు. ప్రతిపక్ష పార్టీగా జిల్లా సమస్యలు రైతాంగ సమస్యలపై తాము మాట్లాడితే విమర్శలు చేయడం మానుకొని వాటిని పాజిటివ్‌గా తీసుకునే దిశగా చూడాలన్నారు. అదే విధంగా పోలవరం ఎత్తు తగ్గించే ప్రయత్నం చేస్తుండటం సరైంది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 45.72 మీటర్లు ఉంటే 195 టీఎంసీలు నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలవరం ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేయడం వల్ల 115 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంచగలమని, దీని వల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తూ కేంద్రం క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. వాస్తవానికి విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును కేంద్రమే పూర్తి చేస్తామని చెప్పినా, 2014లో చంద్రబాబుతోపాటు నాటి బిజెపి నేతలు తన స్వార్థ ప్రయోజనాల కోసం తామే నిర్మిస్తామని చంద్రబాబు చెప్పినా పట్టించుకోలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటిఎంగా వాడుకున్నారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పడం ఇందుకు నిదర్శనం అన్నారు. కేంద్రంలో బిజెపి భాగస్వామ్యంగా ఉన్న టిడిపి తక్షణమే పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్లతోనే నిర్మించేలా ప్రధానమంత్రి మోదీతో ప్రకటన చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే కూటమి పార్టీలు, నేతలు రాష్ట్రానికి ద్రోహం చేసిన వారు అవుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలవరం ఎత్తు తగ్గించకుండా కూటమి నేతలు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు.

పెరుగుతున్న ప్లాస్టిక్ కవర్ల వాడకం

మొదటిపేజి తరువాయి... తినడం వల్ల అనారోగ్యం బారినపడుతున్నాయి. అలాగే చిన్నచిన్న ముక్కలుగా ఏర్పడి మైక్రో ప్లాస్టిక్ రేణువులుగా మారి ప్రజారోగ్యానికి హాని చేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కప్పుల్లో ఇషాక్సి రిజన్స్ వుంటుందని వాటిని ఎక్కువగా వాడితే అన్ని రకాల క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం వుందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా వుండగా 2022 సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ యాక్ట్ ప్రకారం 120 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ కవర్ల తయారు, విక్రయం వాడకంపై ప్రభుత్వం నిషేధం విధించింది. అలాగే 40 మైక్రాన్ల కన్నా తక్కువగా వున్న ప్లాస్టిక్‌ను వాడకూడదని చెబుతోంది. నప్రజలు ప్లాస్టిక్ కవర్లకు బదులు బట్ట సంచులు వాడేలా అధికారులు చర్యలు చేపట్టాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థను వీడి ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజారోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా వుందని పలువురు కోరుతున్నారు.

కర్నూరం ఫ్యాక్టరీలో విషవాయువు పీల్చి ఆరుగురు కార్మికులకు అస్వస్థత

నమొదటిపేజి తరువాయి... గురయ్యారు. ప్రమాదకర వాయువుల కారణంగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో నలుగురు జాతీయ రమదారి పక్కనున్న ఒక కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నట్లు తెలియవచ్చింది. అదే ఆసుపత్రిలో మరో ఒద్దరు ఐసియులో చికిత్స తీసుకుంటున్నారని సమాచారం. కర్నూరం ఫ్యాక్టరీలో ఒక కంట్రైనర్ లాంటి సంపులో కర్నూరం తయారు చేసిన తర్వాత సహజంగా కార్మికులు క్లీన్ చేస్తారు.రెగ్యులర్‌గా జరిగే ప్రక్రియ అది. ఆ విధంగా క్లీన్ చేసిన తర్వాత మళ్లీ కర్నూరం విడతల వారీగా తయారు చేస్తుంటారు. ఆ క్రమంలో సంపు మూత తీసి ఇద్దరు కార్మికులు దిగి క్లీన్ చేసే సమయంలో అనుకోకుండా మూతపడడంతో సంపులో ఉన్న ఇద్దరు కార్మికులు విషవాయువు పీల్చి ఇబ్బందికి గురవుతున్నారని మరో నలుగురు కార్మికులు సంపులోకి దిగి వారిని రక్షించేందుకు గట్టిగా ఈ విధంగా 6 మంది విషవాయువు పీల్చి అస్వస్థతకు గురికావడంతో ఆ కర్నూరం ఫ్యాక్టరీ యాజమాన్యం, సంబంధిత ఉన్నతాధికారులు హుటా హుటిన అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది. రెండు దశాబ్దాలకుపైగా ఉన్న ఆ ప్రైవేట్ సంస్థ లాభాల్లో కొత్త భాగాన్ని అనంతపురం జిల్లాలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రెగ్యులర్‌గా ఆయా సమయాల్లో జిల్లా కలెక్టర్లకు చెక్కులు ఇవ్వడంలో ముందు ఉంటూ వస్తోంది అని చెప్పవచ్చు.

ప్రభుత్వ పథకాల అమలులో జిల్లాను అగ్రభాగాన నిలుపాలన్నదే లక్ష్యం

నమొదటిపేజి తరువాయి... అందిస్తాయని ఇందులో సింహభాగం కనెక్షన్లు 14,877 సత్యసాయి ఏజెన్సీ పరిధిలోనే ఉన్నాయన్నారు. దీపం-2 ఉచిత సిలెండర్‌కు అర్హుల జాబితాలో పేరు లేకపోయినా ఇతరత్రా సమస్యలున్నా బియ్యం కార్డు కల్గిన లబ్దిదారులు టోల్ ఫ్రీ నంబర్ 1967కు లేదా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పిర్యాదు చేయవచ్చన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రతిరోజూ, తాను వారానికి ఒకసారి పిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల రోజువారి సమస్యలు, సేవలకు సంబంధించి టాప్ 100 సర్వీసులను మండలస్థాయిలో పరిష్కారం అయ్యేలా తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సర్వీసులకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. పింఛన్ల పంపిణీలో అనంతపురం జిల్లా రాష్ట్రంలోనే మోదటి స్థానంలో నిలిచిందని మధ్యాన్నం వరకు 86.97 శాంత పింఛన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజల నుండి వచ్చే పిర్యాదులను పరిష్కరించడానికి రెరెన్యూ డివిజినల్, నియోజకవర్గ స్థాయిల్లో ప్రజా సమస్యల పరిష్కార వేది కలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజ ల నుండి వచ్చే సమస్య లను గ్రామ, మండలస్థాయిలో పరిష్కరించడానికి చొరవ చూపాలని సూచించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రగతి పథంలో నడిపించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎన్ఆర్ఈజీఎస్ కింద రోడ్డు సదుపాయాలను కల్పిస్తున్నామని, ఆర్‌అండ్‌బీ రహదారుల మరమ్మతులు చేపడుతున్నామని, ఇప్పుడు దీపం-2 కలెక్షన్ల పంపిణీ జరుగుతోందని వివరించారు.

లబ్దిదారు ఇంటికి వెళ్లి ఉచిత సిలెండర్ అందించిన కలెక్టర్ : అనంతరం కలెక్టర్ డాక్టర్. వినోద్‌కుమార్ ఉరవకొండ పట్టణంలోని ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయం ముందుగల లబ్దిదారు మంజూష ఇంటికి వెళ్లి దీప ం-2 ఉచిత గ్యాస్ సిలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం.నరసింహులు, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ శ్రీనివాసులు, మండల ప్రత్యేకాధికారి కుష్బూ కొఠారి, తహశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ రవిప్రసాద్, సీఎస్‌డీటీ రాము, టీడీపీ నాయకులు ఎస్.కె. కేశవనాయక్, రేగటి నాగరాజు, వి.సుంకరత్నమ్మ, డి.పురుషోత్తం, మాదినేని రామాంజినేయులు, యర్రగుంట్ల వెంకటేష్, ప్యారం కేశవానంద బోదపాటి గోవిందు, మోపిడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారు ఇంటికివెళ్లి ఉచిత గ్యాస్ సిలెండర్ అందిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

కుర్లపల్లిని సందర్శించిన ఆరోగ్య సిబ్బంది

ఆత్మకూరు నవంబర్ 1 ప్రభాతవార్త

విష జ్వరాలతో అల్లాడుతు మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామాన్ని మలేరియా నివారణ అధికారులు,మండల ఆరోగ్య సిబ్బంది పర్యటించారు.కుర్లపల్లికి చెందిన కురుబ ఓబుళపతి గత కొద్దిరోజులు అనారోగ్యం బారిన పడట్టంతో రక్త పరీక్షలు చేయించగా అతనికి మలేరియా అని నిర్ధారణ కావడంతో ఆ గ్రామాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య,మలేరియా జిల్లా అధికారి ఓబులు,ఎంపిడిఓ లక్ష్మినరసింహ,ఆరోగ్య సిబ్బంది పర్యటించారు.బాధితుడు ఓబుళపతిని వెళ్లి అతని ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు.14 రోజులు తప్పక పూర్తి చికిత్సను తీసుకోవాని సూచించారు.ఆత్మకూరు వైద్యాధికాఆరి పర్యవేక్షణలో గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.అందులో గ్రామంలోని అందరికి రక్త నమూనాలను సేకరించారు.గ్రామంలో సిబ్బంది పర్యటిస్తూ గ్రామంలో పరిశుభ్రత,మురుగు కాలువల్లో అబేట్ ద్రావణంను పిచికారి చేసి దోమల లార్వాను నివారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ,ఆత్మకూరు వైద్యులు సబిహా సుల్తానా,శమీమ్ తార,సిబ్బంది మధుబాబు,ప్రీతి,నూర్‌భాషా, శ్రీధర్‌మూర్తి,శేషగిరి, సుధాకర్‌రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుర్లపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆరోగ్య సిబ్బంది

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 ప్రారంభం

కూడేరు, నవంబర్ 1 ప్రభాతవార్త

కూడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణం లోని సచివాలయం-2లో శుక్రవారం రోజున ఉచిత గ్యాస్ సిలిం డర్ల పథకం దీపం-2 ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపం-2 అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు ఉపయోగపడే పథకంలో అందించే మూడు సిలిం డర్లను సొంత ఉపయోగానికి వాడుకునేవారికి అందరికీ అందిస్తామన్నారు. దీపం-2 కింద లబ్ది పొందాలంటే బియ్యం కార్డు ఉండాలన్నారు. అన్ని అర్హతలు ఉన్నాయా లేదా అనేది పరిశీలించి ప్రభుత్వం కొత్త బియ్యంకార్డు ఇవ్వడం జరుగుతు ందని, కార్డులో కుటుంబ సభ్యులను చేర్పిం చాలన్న, తొలగించాలన్న, కొత్త సభ్యున్ని చేర్చాలన్నా రోజు జరగాల్సిన ప్రక్రియని,కొత్త కార్డు రావాలంటే అప్లై చేసుకోవాలని తెలిపారు. ఏజెన్సీల ద్వారా దరఖాస్తు చేస్తూ సిలిండర్లు తెచ్చుకోవాలన్నారు. కూడేరు రవికృప ఏజెన్సీలు దీపం-2 పథకం కింద సేవలు అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డిటి లక్ష్మిదేవి, రీసర్వే డిటి ప్రసాద్,పంచాయితీ సెక్రెటరీ రమాదేవి, సర్పంచు లలితమ్మ, టిడిపి మండల కన్వీనర్ మురళీ, మండల నాయకులు జయప్రకాష్‌గౌడ్, బాబు వెంకటేష్, బొమ్మయ్య, నారాయణ స్వామి, వెంకటేష్ యాదవ్, గ్యాస్ శివ, అంకె బీమా, రాయం మూల వెంకటేష్, వై.ధనుం జయ, చిన్న ఈశ్వరయ్య, ఆశ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఎస్కే యూనివర్సిటీ నుంచి రాజేష్‌బాబుకు పిహెచ్‌డి పట్టా

అనంతపురం,
నవంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

ఎస్కే యూనివర్సిటీ నుంచి డి.రమేష్‌బాబు పిహెచ్‌డి పట్టాను పొందారు. వివరాల్లోకి వెళితే.. డి.రాజేష్‌బాబు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీని సంబంధిత అధికారులు అందజేశ్శారు. ప్రొఫెసర్ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో డి.రాజేష్ బాబు పరిశోధన చేశారు. డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మల్టీ లేయర్డ్ బై డైరెక్షనల్ ఎల్ ఎస్‌టిఎం నెట్‌వర్క్ మోడల్ ఫర్ స్టాక్ ప్రైస్ ప్రిడిక్షన్ బేస్డ్ ఆన్ టెక్నికల్ ఇండికేటర్ ఫీచర్స్ అండ్ ఇట్స్ పర్ఫార్మెన్స్ అనా లసిస్ అనే అంశంపై పరిశోధనలో భాగంగా పలు అంతర్జాతీయ జాతీయ శీర్షికలు ప్రచురణ చేశారు. తమ పరిశోధనకు సహకరించిన డిపార్ట్‌మెంట్ అధ్యాపకులకు, స్కాలర్స్‌కు డి.రాజేష్ బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

డి.రాజేష్‌బాబు

ఇప్పేరులో వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్ర వేత్తల పర్యటన

కూడేరు,
నవంబర్ 1 ప్రభాతవార్త

కూడేరు మండల వ్యాప్తంగా రైతులు 2024 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారం ద్వారా కంది పంటను 3700 హెక్టార్ల విస్తీర్ణంలోనూ మండలం లోని ఇప్పేరు గ్రామంలో 300 హెక్టార్లలో కంది పంటను సాగు చేశారు. రైతులు ప్రధానంగా ఏపి సీడ్స్ సంస్థ సరఫరా చేసిన ఎల్ఆర్జి-52, ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన లేపాక్షి పింక్, ఇతర స్థానిక కంది రకాలను రైతులు సాగు చేయడం జరిగింది. సాగు చేసిన కంది పంటను శుక్రవారం వ్యవసాయ పరిశోధనా సంస్థ రేకులకుంట శాస్త్ర వేత్తలు డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ నటరాజ్‌లు పరిశీలించారు. శాస్త్రవేత్తల పరిశోధన లో మారుకా మచ్చల పురుగు, పచ్చ పురుగు ఉధృతిని గమనించి రైతులకు సస్య రక్షణ సంబంధిత పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, రైతు సేవా కేంద్రం ఎంపిఈఓ శ్రీలత, కంది పంట సాగు చేసిన గ్రామ రైతులు పాల్గొన్నారు.

కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

నూతన డిఇఓను కలిసిన పిఆర్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

నూతనంగా డిఇఓగా ఎం.ప్రసాద్‌బాబు చార్జ తీసుకున్నందున అనంత పురం జిల్లా పిఆర్‌టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి టి.వు రుషోత్తంరెడ్డి, జి.తిమ్మా రెడ్డి, సీనియర్ నాయకులు ఎన్.విష్ణు వర్ధన్‌రెడ్డి, టి.చంద్ర శేఖర్‌రెడ్డి, ఎంవి.శివారెడ్డి, ఎస్. రామ్మూర్తి, వైసి.ప్రసాద్‌రెడ్డి, డా.ఎ.కేశవరెడ్డి, కె.చంద్ర మోహన్‌రెడ్డి, కె.యల్లప్ప, సి.రా మమోహన్‌రెడ్డి, సి.వెంకటేషులు, టి. హనుమంతరెడ్డి, బి.వేమరెడ్డి, జి.వెం కటనారాయణరెడ్డి, సి.రమణారెడ్డి, ఎస్.లక్ష్మినారాయణ, పి.జయప్ర కాష్, జి.శ్రీధర్, పి.శ్రీనివాసరెడ్డి, కె.జగన్‌మోహన్‌రెడ్డి, యస్.నిరంజన్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


డిఇఓను సన్మానిస్తున్న పిఆర్‌టియు నేతలు

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజును కలిసిన టిడిపి నేతలు

పామిడి,
నవంబర్ 1 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులైన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్. రాజును టిడిపి నేతలు గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగర పంచాయితీ మాజీ చైర్మన్ గౌసుపీర, మాజీ ఎంపిటిసి సభ్యులు జింకల సంజీవ, వెంకటేష్ చౌదరి కలిసి అభినందనలు తెలియజేశారు. టిడిపి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎం.ఎస్. రాజు అధికారపార్టీ వైఫల్యాలపై అలుపెరగని ఉద్యమాలు చేస్తూనే కార్యకర్తలకు అండగా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పటికైనా భవిష్యత్తు ఉంటుందని అందుకు నిదర్శనం అధినేత చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మడకశిర ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎంఎస్.రాజు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా నియమితులవ్వటమే అన్నారు. ఎంఎస్.రాజు భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు.

మడకశిర ఎమ్మెల్యే రాజుకు అభినందనలు తెలియజేస్తున్న టిడిపి నేతలు

ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ ఎరుకుల శ్రీను

అనంతపురం రూరల్,
నవంబర్ 01 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ పిల్లిగుండ్ల కాలనీలో నివా సించే ఎరుకుల పరంధామయ్య కుమారుడు ఎరుకుల శ్రీను గురువారం ఇంటి సమీపంలో వేపచెట్టుకు ఊరివేసుకుని ఆత్మ హత్య చేసుకున్న విషయంను స్థానికులు గమనించి వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆత్మహత్య చేసుకున్న ఎరుకుల శ్రీను మృతిదేహాని పంచాయితీ కార్మికులతో కిందకు తీయించి పోస్టుమార్టు నిమితం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గత కొంతకాలంగా ఎరుకుల శ్రీను ఆటో తోలుకుంటు జీవించే వాడని ఏమి జరిగిందో తెలిదుకాని గురువారం వేపచెట్టుకు ఊరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎరుకుల శ్రీను ఆత్మహత్యపై కేసు నమోదు చేశారు.

ఆత్మహత్య చేసుకున్న ఎరుకుల శ్రీనును కిందకు దించుతున్న కార్మికులు

దళిత ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు చేయడం సరైయింది కాదు

బుక్కరాయసముద్రం నవంబర్ 1 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం దళిత ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అక్క పై కొందరు అసత్య ప్రచారాలు చేయడం సరైయింది కాదని శింగనమల నియోజకవర్గం అసైమెంట్ కమిటి మాజి సభ్యుడు బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బంగి రాము ఆరోపించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైయి కేవలం 5 నెలలు మాత్రమే కావస్తుంది.నియోజకవర్గం సమస్యల పై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకపోయి నియోజక వర్గానికి ప్రత్యేక నిధులకోసం ప్రయత్నంచేస్తున్నారు, శింగనమల చెరువు నిండితే శింగనమల ప

కట్టెల పొయ్యి ఉన్న ఇంటికి గ్యాస్ సిలిండర్ తెచ్చింది చంద్రబాబే

- ఆ రోజు దీపం పథకంతో మహిళలకు పొగ నుంచి విముక్తి కల్గించారు

- ఈ రోజు ఉచిత గ్యాస్ సిలిండర్లతో ఆర్థిక భారం తగ్గించారు

రామగిరి, నవంబర్ 1 ప్రభాతవార్త

ఒకప్పుడు కట్టెల పొయ్యిలతో మహిళలు పడుతున్న ఇబ్బందులు గమనించి, పేదల ఇంటికి గ్యాస్ సిలెండర్లు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని రాష్ట్రాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం ధర్మవరంలో అట్టహాసంగా ప్రారంభమైంది. మంత్రి సత్యకుమార్ ఆధ్వర్యంలో లక్ష్మి గ్యాస్ ఏజెన్సీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, జనసేన నేత మధుసూధన్‌రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే రామగిరి మండల కేంద్రంలో కూడా ఈ పథకాన్ని ప్రారంభజంచారు. తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు. ఇంటింటికీ వెళ్లి గ్యాస్ సిలిండర్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కానుకగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 2,684 కోట్లు ఖర్చు అవుతోందన్నారు. ప్రస్తుతం గ్యాస్ ధర 876 ఉండగా, ఇందులో కేంద్రం 25 రూపాయలు ఇస్తోందని, 851 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంద న్నారు. మీరు గ్యాస్ బుక్ చేసు కున్న 48 గంటల్లో మీ అకౌంట్లలో నగదు జమా అవుతు ందన్నారు. ఈ సందర్భంగా సత్య కుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జరిగిన అన్యా యాన్ని కచ్చితంగా సరి చేస్తున్నా మన్నారు. అర్హత ఉన్న పత్రి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఉచిత సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీత

ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం

- ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి - ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

మడకశిర టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త

.ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయం అని ఎమ్మె ల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిర పట్టణంలో శుక్రవారం అమరాపురం బస్టాండ్‌లో దీపా వళి కానుకగా ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొనా న్నారు. గ్యాస్ సిలిండర్‌లను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవ ర్గానికి ఉచితంగా గ్యాస్ సిలిండ ర్లు అందించాలంటే రూ.21.30 కోట్లు ప్రభుత్వపంఐ భారం పడుతుం దన్నారు. మహిళలకు ఇచ్చిన మాట నిలబె ట్టుకోవాలని ముఖ్య మంత్రి అమలు చేశారన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి ఇచ్చిన హామీలను నెరవేర్చడం తోపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పంతో ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి అప్పుల పాలు చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని చెక్కదిద్ది నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగాలు, అభివృద్ధి పనులు దశల వారీగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక సిద్ధం చేశార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా కార్యని ర్వహక కార్యదర్శి రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, తహశీల్దా ర్ కరుణాకర్, కౌన్సిలర్లు వైస్ చైర్మన్ వెంకటలక్ష్మమ్మ, బలరాం, మేఘన రమేష్, ఉమాశంకర్, హనుమ ంతు, తెలుగు యువత నాయకుడు తిమ్మరా జు, మాజీ కౌన్సిలర్లు, కల్లుమరి సర్పంచు నాగరాజు, ప్రభుత్వ అధ కారులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, అధ్యక్షు రాలు బ్రమరాంబిక, డీలర్లు అ ంజనమ్మ, రవి, సోము, చంద్ర, మెప్మా ఆర్పీలు శకుంతల, అఖిలమ్మ, శ్రీదేవి పార్వ తి, రంగలక్ష్మి, భాను, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు, టిడిపి, జనసేన, బిజెపి నాయ కులు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, నవంబర్ 01 ప్రభాతవార్త:

పట్టణంలోని 17వ వార్డులో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా శుక్రవారం దీపం-2 ఉచిత గ్యాస్ సిలెండర్లను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రల్లో చాలాసార్లు ఎన్నికలు జరిగినా ఎప్పుడు కూడా ఏపార్టీ ఇంత పెద్దఎత్తున మెజార్టీ వచ్చిన సందర్భం లేదన్నారు. 100సీట్లల్లో నిలబడితే 93సీట్లు ఎన్డీఏ కూటమి గెలిచిందని, మూడు పార్టీకు సంబంధించిన ఎన్డీఏ కూటమి ఇంత పెద్ద మెజార్టీని అందించారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో కూడా ఏ ఎమ్మెల్యేకు ఇవ్వని మెజార్టీని నాకు ఇచ్చి నన్ను ప్రజలు ఆశీర్వదించారన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఏడానికి అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను ఇచ్చే కార్యక్రమాన్ని మా ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఎక్కువ మంది లబ్దిదారులు ఈ ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకంలో ఉన్నారని, అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2,14,970దీపం పథకం క్రింద అర్హులు ఉంటే రాయదుర్గం నియోజకవర్గ లో 40,171మంది ఉన్నారన్నారు. ఎక్కువ మంది గతంలోనే దీపం పథకం క్రింద లబ్దిదారులుగా ఉన్నారు కాబట్టి ఈ దీపం-2 పథకంలో వారికి ఈ రోజు మేలు కలుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం ఆర్థికంగా సతమతమౌతున్నా వెనుకడుగు వేయకుండా ఇచ్చిన మాట కోసం ఆరు నెలలు గడవ ముందే ఫించన్లు పెంచారని, ఈ రోజు ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ఇంత పెద్ద ఎత్తున పేదలకు సహాయం చేసే ప్రభుత్వం భారత దేశంలో ఎక్కడా కనబడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్న ప్రభుత్వమే మన కు కనిపిస్తుందన్నారు. కాబట్టి పేదల, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వ మని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఐదు సంవత్సరాలు అరాచక పాలన ను అనుభవించి ప్రజలు స్వేచ్ఛవాములను పెంచుకుంటున్నారని, సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని, అభివృద్ధి పథకాలను అందుకుంటున్నా న్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు టంకాశాల హనుమంత, బం గి శంకర్, సంతప్‌కుమారీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్లు అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ

మహిళలకు పొగ నుంచి విముక్తి కల్పించిన ఘనత చంద్రబాబుదే

-పుట్టపర్తిలో దీపం 2 పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,

పుట్టపర్తి టౌన్ నవంబర్ 01 ప్రభాతవార్త

గతంలో కట్టెల పొయ్యిలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు ఇంటి ముంగిటకే గ్యాస్ సిలిండర్‌లు అందించి పొగ నండి విముక్తి కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం శుక్రవారం పుట్టపర్తిలో అట్టహాసంగా ప్రారంభమైంది.పుట్టపర్తి పట్టణంలోని సాయిఆరామంలో ఆర్డీఓ సువర్ణ అధ్యక్షతన ప్రశాంతి గ్యాస్ ఏజెన్సిస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పథకాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.తాజాగా గ్యాస్ బుక్ చేసుకున్న మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారు.అనంతరం ఎనుములపల్లిలో ఆర్డీఓ తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునా థ్‌రెడ్డి, చేతుల మీదుగా లబ్దిదారులకుసాకల పూతప్ప,టైలర్ ఆనంద్ నివాసా నికి వెళ్లి గ్యాస్ సిలిండర్లును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న మహిళలకు ఏడాదికి మూ డు గ్యాస్ సిలిండర్లు అందించి ఆర్థిక భారం నుండి పేదలను గట్టెక్కిందా డన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దీపావళి కాను కగా కూటమి ప్రభుత్వం ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తో ందన్నారు.ఈ నియోజకవర్గంలో83583 గ్యాస్ కనెక్షన్‌లకు ఈ పథకం ద్వారా ఏడాదికి 3 సిలిండర్లకు కలిపి21 కోట్లు 92 లక్షల79వేల999ల ఖర్చు వుతోందనానన్నరు.ప్రస్తుతం గ్యాస్ ధర 874.50 రూ ఉం డగా ఇందులో కేంద్రం ప్రభు త్వం 25 రూఇస్తోందని 851 రూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంద న్నారు.మీరు గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లో మీ అకౌంట్లోకి నురుగా జమ అవుతుం ద ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వివరించారు.మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా పేదలకు గతంలో ఇస్తున్న 3000 రూ పెన్షన్లకు 1000లకు పెంపుతో నెలకు 4000 రూ ప్రతి లబ్దిదారుని ఇంటికి వాలంటీర్ లేకుండా ఈ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ,మున్సిపల్ కమీషనర్ ప్రహ్లాద,పుట్టపర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శుభదాస్,మండల ఇన్చార్జి ఎమ్మార్వో కళ్యాణ్,గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు అమరేశ్వరరే రాజివ్‌దేవ్,సివిల్ సప్లై అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి జనసేన.బిజెపి నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకోండి - ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి

అమరాపురం, నవంబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని విరపసముద్రం గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన, జయంతి వేడుకలను గత మూడు రోజుల నుండి విరప సముద్రం వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి, టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మహర్షి వాల్మీకి విగ్రహానికి విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి దిక్సూచీగా మహర్షి వాల్మీకి కృషి చేశారని ఆయన అడుగు జాడల్లో నడిచి సమాజం హితం కోసం పాటుపడాలన్నారు. అదేవిధంగా మీ పిల్లలను బాగా చదివించి సమాజాబి వృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విచ్చేసిన ప్రముఖులను వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, రాష్ట్ర ఒక్కలిగా సాధికారతచైర్మన్ విఎం పాండురంగప్ప, మాజీ మండల టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, రాష్ట్ర టిడిపి రైతు అధికారప్ర తినిధి కెఎన్ సురేష్, రాష్ట్ర వాల్మీకి సాధికారక సభ్యుడు మంజు నాథ్, మండల ఎస్‌సి సెల్ అ ధ్యక్షులు చెన్నప్ప, మాజీ స ర్పంచు చంద్రశేఖ ర్‌గౌడ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ కార్య దర్శి నవీ న్‌కుమార్, ఎంపి టిసి శ్వేతనగేష్, యువ నాయ కుడు నా గోనపల్లి మంజునాథ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, దాసిరెడ్డ, కాంతరా జు, చన్న బసప్ప, వివేక్, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న వైకాపా నాయకులు : అమరాపురం మండలం విరుపసముద్రం గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ శుక్రవారం పాల్గొని విశేషపూజలు నిర్వహించారు. అదేవిధంగా ఎంపిపి ఈరన్న, జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్‌ఎంపిపి కృష్ణమూర్తి, స్థానిక సర్పంచు జితేంద్ర, ఎంపిటిసి శ్వేతనగేష్, ఉపసర్పంచు నవీన్, సీనియర్ నాయకులు ఈరన్న, నాగేంద్రప్ప, అంబరీష్, బాలు, రంగస్వామి, మను, రమేష్, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖులను సన్మానించారు.

విశేషపూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి

రామరాజుపల్లి సంఘంలో అవకతవకలు వాస్తవమే

: యానిమేటర్ తొలగింపుకు, బకాయిల రికవరీకి చర్యలు

యాడికి(తాడిపత్రి), నవంబరు1, ప్రభాతవార్తః యాడికి మండలంలోని రామరాజుపల్లికి చెందిన మహాలక్ష్మి సంఘంలో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనని అధికారుల విచారణలో తేలిందని ఏపీఎం చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. కొందరు సంఘం సభ్యులు డీఆర్డీఏ వెలుగు శాఖ ఉన్నతా ధికారులకు ఆధారాలతో కూడిన ఫిర్యాదు చేయడంతో తాడిపత్రి ఏరియా కో-ఆర్డినేటర్ వీరాసా ్వమి ఇటీవల విచారణ చేపట్టారు. ఈ విచారణలో సంఘం నుంచి నిష్క్రమిస్తున్న సభ్యురాలు రూ. 8 వేలు బకాయితీతో పాటు మరో రూ. 500 లు వడ్డీ కూడా చెల్లించాల్సి ఉందని, యానిమేటర్ తీర్మానాలు రాయడంలోనూ, తీర్మానాలకు చెందిన పుస్తకాల నిర్వహణలోనూ నిర్లక్ష్యం వహించడం, కొందరు సభ్యులు బకాయిలు చెల్లిం చకపోయినా చెల్లించినట్లు నమోదు చేయడం వంటి అవకతవకలకు పాల్పడినట్లు తేలింది. దీంతో ఏసీ వీరాస్వామి తన విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదించారు. అవకతవకలకు పాల్పడటంతో పాటు వయసు రీత్యా కూడా సదరు యానిమేటర్‌ను తొలగించమని, సభ్యురాలు చెల్లించాల్సి న బకాయిలు చెల్లించులాగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో శుక్రవారం ఏపీఎం చంద్రశేఖర్ గ్రామైక్య సంఘం సభ్యులతో రామరాజుపల్లిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలను సభ్యులకు తెలియజేసి తాము తీసుకుంటున్న చర్యలను వివరించారు. నూతన యానిమేటర్‌గా దేవి అనే మహిళను ప్రతిపాదిస్తూ తీర్మానం చేయడంతో ఆ వివరాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు, బకాయిల చెల్లింపును సంఘం ఖాతాలో జమచేసేలా చర్యలు తీసుకుంటామని ఏపీఎం పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఏపీఎం చంద్రశేఖర్

కేంద్ర, రాష్ట్ర నిధులతో ఉత్తమ ధర్మవరంగా తీర్చి దిద్దుతా..

- అందరి సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తా..

- మొదటిసారి కౌన్సిల్ మీట్‌కు హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, నవంబర్ 1 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు అందరి సహకారం ఎంతో అవసరమని, పార్టీలకు అతీతంగా కౌన్సిలర్లు, అధికారులు ప్రజలందరూ సహకరి ంచాలని మంత్రి సత్యకుమార్‌యాదవ్ కోరారు. శుక్రవారం ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో మొట్ట మొదటి సారి మంత్రి పాల్గొని పలు విషయాలపై మున్సిపల్ పాలక వర్గంతో చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధిలో భాగంగా కౌన్సిల్ తీర్మాణం లోని 53 అంశాలపై కౌన్సిలర్లతో మున్సిపల్ చైర్మన్ లక్ష్మి ఆధ్వర్యంలో చర్చించారు. కౌన్సిలర్లు అందరూ కూడా 53 అంశాలపై తమ ఆమోదాన్ని తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, రామకృష్ణ, బ్రహ్మయ్య తదితర కౌన్సిలర్లు పట్టణంలో నెలకొన్న సమస్యలను వారు చైర్మన్‌తోపాటు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ.. పట్టణంలో వీధి దీపాల సమస్య, సమాధుల సమస్య, మున్సిపల్ ఆఫీసులకు వచ్చే కరెంటు బిల్లుల సమస్య, ధర్మవరం నుంచి చిన్నూరుకు వెళ్లేందుకు బ్రిడ్జి ఏర్పాటు, డ్రైనేజీ సమస్య కాలువలను వెడెల్పు పెంచే సమస్య, చెత్తను తొలగించేందుకు వచ్చే ఆటోలు సరిగా రావడం లేదని, పురపాలక సంఘానికి రావలసిన టౌన్‌ప్లానింగ్ నిధులు కొందరు అధికారుల సొంత ఖాతాలకు వెళ్తున్నాయని టౌన్‌ప్లానింగ్ అధికారుల అవినీతి అధికంగా ఉందని, తదితర సమస్యలన్నీ కూడా కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యల న్నింటిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన ఉద్యోగులను పరిచయం చేసుకుని పట్టణంలో చెత్త విషయంలో మాత్రం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేస్తూ అపరిశుభ్రత లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. పట్టణ సమస్యలకు నూతన కమిషనర్ ప్రమోద్‌కుమార్ కూడా సమాధానమిస్తూ అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా తాను కృషి చేస్తానని మంత్రి, చైర్మన్‌తోపాటు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

వజ్రకరూరు మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

-జెడ్పీహెచ్‌ఎస్‌లో కమ్యూనిటీ సోక్ పిట్స్ పనులకు భూమిపూజ - మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ - రాగులపాడులో ఉపాధిహామీ కింద రహదారి పనుల ప్రారంభం - వెంకటాంపల్లిలో కొండపై ఖండిత కందకాల పనులు తనిఖీ - మండల ప్రత్యేకాధికారికు షోకాజ్ నోటీసు జారీకు ఆదేశం

ఉరవకొండ, నవంబర్ 1 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటుకు భమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్, తహశీల్దార్ కార్యాలయాలను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. వెంకటాంల్లి గ్రామ పరిధిలో కొండపై ఖండిత కందకాల తవ్వకం పనులను, అదేగ్రామంలో గోకులం షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. వివరాల్లోకి వెళితే... జెడ్పీహెచ్‌ఎస్‌లో సోక్ పిట్స్‌కు భూమిపూజ చేసిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ నీటి సంరక్షణ కంది ఉపాధిహామీ పథకం ద్వారా 47వేల రూపాయలతో చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ద్వారా అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయం తనిఖీ చేసి మండలంలో పింఛన్ల పంపిణీ వేగవంతం చేయాలని, మండలంలోని రాగులపాడు, పందికుంటలో త్వరగా వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యాల యంను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి రాకపోవ డంతో షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంను తనిఖీచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు, సకాలంలో అందించాలని ఆదేశించారు. కార్యాల యంలో ఎన్ని పోస్టులు ఉన్నాయి, ఖాళీలెన్ని ఉన్నాయో అడిగి తెలుసు కున్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. వెంకటా ంపల్లి గ్రామ సందర్శనలో కొండపై ఉపాధిహామీ కింద చేపట్టిన ఖండిత కందకాలను పరిశీలించారు. కొన్ని చోట్ల కొలతల ప్రకారం పనులు చేపట్టడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని వచ్చే సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహి ంచాలని పీడీ సలీమ్‌భాషను ఆదేశిం చారు. కందకాల కొలతలను ఎంపీడీఓలు తనిఖీ చేయాలని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో వారు తనిఖీలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అదేగ్రామంలో ఉపాధిహామీ కింద ఆనంద్ అనే వ్యక్తి ఇంటివద్ద 2.30 లక్షల రూపాయలతో చేపట్టిన వ్యక్తిగత పశువుల పాక నిర్మాణానికి భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టా లని, అవసరమైన మెటీరి య ల్ త్వరితగతిన అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రాగు లపాడు గ్రామ పరిధిలో చేపట్టిన రహదారి పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ భూమి పూజ చేసి ప్రారభించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీమ్ భాష, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ రవిప్రసాద్, తహశీల్దార్ నయాజ్ అహ్మద్, డ్వామా ఏపీడీ శైలజ, ఎస్ఐ ఖాజాహుస్సేన్, డిప్యూటీ తహశీల్దార్ నరేష్‌కుమార్, ఆర్ఎస్ డీటీ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

రేగాటి పల్లి చెరువుకు జలహారతి కార్యక్రమంలో మంత్రి

- 41 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త

ధర్మవరం మండలంలోని రేగాటిపల్లి చెరువుకు మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగపూజ అనంతరం మంత్రి గ్రామస్తులతో మాట్లాడుతూ.. రేగాటిపల్లిచెరువు నిండా నీరు నిండడం ఈ చెరువుకు జలహారతి ఇచ్చే అవకాశం నాకు రావడం చాలా ఆనందదా యకమని తద్వారా ఈ చెరువు కింద ఉన్న గ్రామాల రైతులందరూ సకాల ంలో పచ్చిని పంటలు వేసుకుని మంచి అభివృద్ధి బాటలో రైతులందరూ సుఖ సంతోషాలతో జీవించాలలన్నారు. రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి చొరవతో రోడ్ల నిర్మాణం తోపాటు రేగాటిపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాన్న విషయాన్ని తెలియజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిలకం మధుసూధన్‌రెడ్డి, సతీమణి చాయా దేవి, ఎంపిడిఓ సాయి మనోహర్, ఏపిఓ అనిల్‌కుమార్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జయరాంరెడ్డి, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జలహారతి ఇస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, నవంబర్ 1 ప్రభాతవార్త

మహిళల అభ్యున్నతే ఎన్‌డిఎ కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం స్థానిక గుంతకల్లప్ప కళ్యాణమండపంలో దీపం-2 పథకం కింద మహిళకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా తెల్లరేషన్‌కార్డు కలిగిన మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఏర్పడ